ప్రజాశక్తి
శుక్రవారం 9 మే 2025
8 పేజీలు
విశాఖపట్నం
అనకాపల్లి

లేటరైట్ విధ్వంసం

- లోయలుగా మారిన తవ్వక ప్రాంతం
- గిరిజనుల జీవనోపాధికి దెబ్బ
- మూసుకుపోనున్న గెడ్డలు
- సాగు, తాగునీటికి కరువు

తవ్వకాలతో లోయలా మారిన నాగులకొండ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'గనుల తవ్వకాలతో పొయ్యిలోకి పుల్లముక్క దొరకదు. తాగడానికి నీరుండదు. పంటలు నష్టపోతాం. ఏకమై ఆడ, మగ వెళ్లి మైనింగ్ ఆపుచేస్తాం' అని అసనగిరికి చెందిన గిరిజనుడు జర్తా వెంకటస్వామి అన్నాడు. ఆయన మాటల వెనుక లేటరైట్ తవ్వకాలకు అనుమతులిచ్చిన భూములకు ఆనుకొనివున్న పోడు వ్యవసాయం, దాని కిందవున్న గెడ్డలు దెబ్బతింటాయన్న ఆందోళన వుంది. గిరిజనులకే కాదు, నర్సీపట్నం నియోజకవర్గంలోని నాతవరం మండలం, సుందరకోట పంచాయతీ నాగులకొండ లేటరైట్ తవ్వకాల ప్రదేశాన్ని దగ్గరకెళ్లి చూసిన వారెవరికైనా మైనింగ్ తవ్వకాల నష్టం అర్థమవుతుంది. నేలమట్టానికి కొన్ని వందల అడుగుల లోతులో లేటరైట్ తవ్వుతున్నారు. కొండపైనున్న చెట్లను అనుమతుల్లేకుండానే నరికిపడేస్తున్నారు. భమిడికలొద్ది అన్‌సర్వేడ్ ల్యాండ్‌లోని భమిడికిలొద్దిలో జర్తా లక్ష్మణరావుకు లేటరైట్ తవ్వకాలకు కేటాయించిన 296.34 ఎకరాలు, సింగం భవానికి కేటాయించిన 97 ఎకరాలు, కె.లోవరాజుకు కేటాయించిన 50 ఎకరాల్లో మైనింగ్ వ్యాపారుల తవ్వకాలు జరుగుతున్నాయి. అవి జోరందుకుంటే కొండల కింద ఒదిగివున్నట్లు మిగతా 2లో..

తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి సమీపంలో ఉన్న అసనగిరి

బకాయిలపై కలెక్టర్‌తో చర్చిస్తున్న కోటేశ్వరరావు

గ్రంథాలయ సంస్థకు

రూ.148 కోట్ల సెస్సు బకాయి చెల్లించండి

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థకు జివిఎంసి రూ.148 కోట్ల సెస్సు బకాయి ఉందని, ఆ సొమ్మును చెల్లించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు గురువారం జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌ను కలిసి కోరారు. విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా కోటేశ్వరరావు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు, స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ ఎ.రవినాయుడులతో కలిసి ముందుగా మహారాణిపేటలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్‌తో చర్చించారు. సెస్సు బకాయి సొమ్మును త్వరగా చెల్లించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం ఒకేసారి కాకుండా దఫదఫాలుగా బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అందుకు ఆయనకు జి.కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

వార్త 2లో..

రక్షణ గోడల నిర్మాణానికి శంకుస్థాపన

వార్త 2లో..

'సేఫ్ స్టే' మొబైల్ యాప్ ఆవిష్కరణ

వార్త 6లో..

సిఐ స్వర్ణలతే ఎసిబి నకిలీ ఎస్‌పి

- అరెస్టు చేసిన పోలీసులు
- గతంలో ఆమెపై నోట్ల మార్పిడి కేసు

ప్రజాశక్తి - మధురవాడ : స్థానిక సబ్ రిజిస్ట్రార్ చక్రపాణిని బెదిరించిన నకిలీ ఎసిబి ఇన్‌స్పెక్టర్ సుధాకర్ కేసులో ఆసక్తికర ట్విస్ట్ చోటుచేసుకుంది. సుధాకర్ భాగోతం వెనుక గతంలో ఇలాంటి నేరాలకే పాల్పడి వేటుకు గురైన రిజర్వ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత ఉందని పోలీసులు గురువారం తేల్చారు. ప్రస్తుతం బాపట్ల ఆర్మ్‌డ్ రిజర్వులో సిఐగా పనిచేస్తున్న ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పిఎం.పాలెం సిఐ బాలకృష్ణ వెల్లడించారు.

అసలింతకీ ఏం జరిగింది ?

సుధాకర్ అనే వ్యక్తి బుధవారం మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి తాను ఎసిబి సిఐనని రిజిస్ట్రార్‌ను పరిచయం చేసుకున్నాడు. రెండు మూడు రోజుల నుంచి గమనిస్తున్నానని, ఉద్యోగం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని రిజిస్ట్రార్‌ను బెదిరించాడు. ఎటువంటి కేసూ లేకుండా చేసేందుకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసాడు. అనుమానం వచ్చిన సబ్ రిజిస్ట్రార్ 'మీరు ఎసిబి సిఐ అని ఎలా నమ్మాలి' అని ఎదురు ప్రశ్నించాడు. దీంతో ఎసిబి ఎస్‌పిగా చెప్పుకునే ఒక మహిళతో సుధాకర్ ఫోనులో మాట్లాడించాడు. ఆ మహిళ సైతం తాను ఎసిబి ఎస్‌పినని బెదిరించడంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్ట్రార్ చక్రపాణి పిఎం.పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి నకిలీ ఎసిబి అధికారిని అదుపులోకి తీసుకున్నారు.

కూపీ లాగితే ఒక్కొక్కటిగా విషయాలు వెలుగుచూశాయి. సుధాకర్ ఫోన్‌లో నకిలీ ఎసిబి ఎస్‌పిగా పరిచయం చేసుకుని రిజిస్ట్రార్ చక్రపాణిని స్వర్ణలత బెదిరించినట్టు ఫోన్ నెంబర్ ఆధారంగా పోలీసులు గుర్తించారు. ఆమెను అరెస్టు చేశారు. గతంలో విశాఖలో రూ.2 వేల నోట్ల మార్పిడి వ్యవహారంలో కొందరిని ఆమె బెదిరించి అరెస్టయి, జైలుకు కూడా వెళ్లారు.

కెజిహెచ్ నుంచి రిమాండ్ ఖైదీ పరార్

నాగరాజు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న రిమాండ్ ఖైదీ ఒకరు గురువారం పరారవడం చర్చనీయాంశమైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఓ చోరీ కేసుకు సంబంధించి ఎంవిపి క్రైమ్ పోలీసులు ఇటీవల విజయవాడ సమీప కొండపల్లికి చెందిన నామాల నాగరాజును అరెస్టు చేసి విశాఖలోని సెంట్రల్ జైలుకు తరలించారు. క్రైం నెంబర్ 167/2025 కింద నాగరాజుపై బిఎన్ఎస్ చట్టం ప్రకారం 307 సెక్షన్ నమోదు చేశారు. తనకు ఆరోగ్యం బాలేదని చెప్పడంతో ఎస్కార్ట్‌ను ఇచ్చి సెంట్రల్ జైలు సిబ్బంది నాగరాజును కెజిహెచ్‌లోని ఎస్-2 వార్డుకు తరలించారు. గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో ఎస్కార్టు కళ్లుగప్పి కెజిహెచ్ నుంచి నాగరాజు పరారయ్యాడు. ఆయన కోసం గాలింపు కొనసాగుతోంది. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మేయర్ పీలా శ్రీనివాసరావు

పథకాల అమలుపై ఆరా తీస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను జివిఎంసి యుసిడి విభాగం సకాలంలో అందించాలని, మహిళల ఆర్థిక పురోగతికి సహకరిస్తూ చిత్తశుద్ధితో అధికారులు విధులను నిర్వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో జివిఎంసి అదనపు కమిషనర్లు డివి.రమణమూర్తి, ఎస్ఎస్.వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) సత్యవేణి, ఇతర యుసిడి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ఏయే కేటగిరీల్లో ఎన్ని ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ఆరా తీశారు. నైట్ షెల్టర్లలో రాత్రి 11 గంటల తర్వాత అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. నగరంలో ఉన్న 25 అన్నా క్యాంటీన్లను అధికారులు సందర్శించి భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. తాను కూడా అన్నా క్యాంటీన్లో భోజనం చేసి భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానన్నారు. నగరంలో నిర్మించిన టిడ్కో గృహాలలో అనర్హులు ఉన్నారని, చాలాచోట్ల టిడ్కో గృహాలు ఖాళీగా ఉన్నాయని, మొత్తం మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

లేటరైట్ విధ్వంసం

కనిపించిన గిరిజన ఆవాసాలు నిర్జీవంగా మారనున్నాయి.

రానురానూ నివాసిత ప్రాంతాల దరిలో తవ్వకాలు జరిగితే పోడు వ్యవసాయం, కొండ కిందన పండించే వరి, ఇతర ఆహార పంటలకు నీటి వసతి లేకుండా పోతుంది. లేటరైట్ తవ్వకాలకు వేసిన మార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తే కొండలు, వాటిపైనున్న వివిధ రకాల చెట్లు, మొక్కలు ధ్వంసమవుతాయని ఇట్టే అర్థమవుతుంది. సిమెంట్ తయారీ, ఇతర నిర్మాణ అవసరాలకు ఉపయోగిస్తున్న లేటరైట్‌కు డిమాండ్ వుండడంతో మైనింగ్ వ్యాపారులు, వారికి సహకరిస్తున్న అధికార పార్టీ పెద్దల కళ్లన్నీ నాతవరం అన్‌సర్వేడ్ ల్యాండ్‌లోని లేటరైట్ చుట్టూ తిరుగుతున్నాయి. ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనుల హక్కులు, వనరులు, ఖనిజాలను కాపాడాల్సిన వారంతా ఒక్కటై లూఠీ చేస్తున్నారు. లేటరైట్ తవ్వకాలతో నాతవరం మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రాజవొమ్మంగి మండలంలోని పలు గ్రామాలు ప్రభావితమవుతాయి. అసనగిరి, సిరిపురం, ముంతమామిడిలొద్దు, భమిడికలొద్ది, తొరడ, యర్రంపేట, సరుగుడు, సుందరపుకోట, కిండంగి సహా పలు గిరిజన గ్రామాలకు నష్టం వాటిల్లనుంది.

'మేముండే కొండ అవతల మైనింగ్ జరుగుతోంది. మావైపు తవ్వితే జీడితోటలు పోతాయి. కొర్రలు, జొన్న, గంటెలు వంటి పంటలు నాశనమవుతాయి. నీరు దొరకదు' అని సల్ల గంగరాజు వాపోయాడు. లేటరైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తున్న గిరిజనులను ప్రలోభపెట్టేందుకు నర్సీపట్నానికి చెందిన మైనింగ్ వ్యాపారి డబ్బులు ఇస్తున్నాడు. గిరిజనులను చీల్చి లేటరైట్ తవ్వకాలకు అనేక కుయుక్తులు పన్నుతున్నాడు. లేటరైట్ లాభం రుచి మరిగిన వ్యాపారులు ఇంకొంతమంది గిరిజనులతో దరఖాస్తులు చేయించారు. ఆ దరఖాస్తులకు అనుమతులు లభిస్తే వందల ఎకరాల అన్‌సర్వేడ్ ల్యాండ్ కొండలు లేటరైట్ తవ్వకాలతో పెద్దపెద్ద లోయలుగా మారుతాయి. గిరిజనులకు జీవనోపాధి లేకుండాపోతుంది. మైనింగ్ మాఫియా లాభాలకు గిరిజనుల జీవితాలను ఫణంగా పెట్టి, గిరిజన చట్టాలను ఉల్లంఘించి మంజూరు చేసిన అనుమతులన్నీ రద్దు చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

టిడ్కో గృహాల జాబితా, వాటి వివరాలను అందించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించారు. సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి.లక్ష్మి, సూర్యకళ, డిపిఒలు హనుమంతు శంకర్, సురేష్, డిప్యూటీ తహశీల్దారు నాగలక్ష్మి పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సుమారు రూ.40 లక్షల వ్యయంతో నవీకరించిన సెక్టార్ - 1, ఎంవిపి కాలనీ సమీపంలోని విఎంఆర్‌డిఎ కల్యాణ మండపాన్ని మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్, కమిషనర్ కెఎస్.విశ్వనాథన్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఇది పేద, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండే కల్యాణ మండపమని తెలిపారు. కార్యక్రమంలో బొలిశెట్టి సత్యనారాయణ, జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, డిఎఫ్ఒ సుజాతా శివానీ పాల్గొన్నారు.

బాదంతో గుండెకు మేలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గుండె ఆరోగ్యానికి బాదం ఎంతో మేలు చేస్తుందని మ్యాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ అన్నారు. గురువారం ఉదయం బీచ్ రోడ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బీచ్ వాకర్స్‌ను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. రానున్న మాతృ దినోత్సవాన్ని కాలిఫోర్నియా బాదంతో జరుపుకోవాలని, తద్వారా ఇంటిల్లపాదికి ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి 15 రకాల పోషకాలు లభిస్తాయని, ఈ పోషకాలు ప్రధానంగా గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయని తెలిపారు.

అందుబాటులోకి విజన్ ఎఐ టెక్నాలజీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టెలివిజన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్న నేపథ్యంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుంటూ విజన్ ఎఐ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు వస్తున్నట్టు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ విజువల్ డిస్ ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లవేష్ డాంగ్ తెలిపారు. గురువారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో అల్ట్రా ప్రీమియం 2025 మోడళ్లు నియో క్యూ ఎల్ఇడి 8కె, నియో క్యూ ఎల్ఇడి 4కె, ఒఎల్ఇడి, క్యూ ఎల్ఇడి టీవీలు ది ఫ్రేమ్ లైనప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ముచ్చటించారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, విజయవాడలో

ఎఫ్.ఎ.నెం. 205 ఆఫ్ 2024

బిట్వీన్ :
మెస్సర్స్ టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్
...పిటీషనర్ / అప్పిలెంట్ / ఆపోజిట్ పార్టీ
మరియు
మెస్సర్స్ విమ్లా ఇన్ఫ్రాస్ట్రెక్చర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్ / కంప్లైనెంట్

టు
ఆర్-3: లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్
లీలా కృష్ణ టయోటా, అధీకృత సేవా కేంద్రం, దాని అధీకృత వ్యక్తి ద్వారా ప్రతినిధి, డోర్.నెం. 164/1, పరదేశిపాలెం, ఎన్.హెచ్.-5, మధురవాడ, విశాఖపట్నం-530 014.

పై నెంబరు ఎఫ్.ఎ.నెం.205 ఆఫ్ 2024లో రెస్పాండెంట్-3 అయిన మీకు పై స్టేట్ కమీషన్ / శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా హైకోర్టు / స్టేట్ కమీషన్ వారు ఆర్డరు వేస్తూ ది.26-05-2025కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగాగానీ లేక మీ అడ్వకేటు ద్వారా గానీ పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు అప్పీలును మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం) వాయిదా తేది: 26-05-2025.
కింగ్ స్టబ్ & కసివా అడ్వకేట్స్
పిటీషనర్ / అప్పిలెంట్ / ఆపోజిట్ పార్టీ తరపు న్యాయవాది, విజయవాడ
సెల్: 9847657976

రక్షణ గోడల నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరాభివృద్ధే ధ్యేయంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్టు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన మూడో జోన్ 15వ వార్డు పరిధి వెంకోజీపాలెం కొండ వాలు ప్రాంతాల్లో పలు రక్షణ గోడల నిర్మాణాలకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్, స్థానిక కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు పలు కంపెనీలను నగరంలో నెలకొల్పుతున్నామన్నారు. వెంకోజీపాలెం కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు చాలా అవసరమున్నందున కార్పొరేటర్ సూచనల మేరకు 15వ వార్డులో రూ.3.5 కోట్ల అంచనా వ్యయంతో పలు కొండవాలు ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ రక్షణ గోడల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి సంబంధిత కాంట్రాక్టర్లు అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జివిఎంసి ఇంజినీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడో జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజినీరు గంగాధర్, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి విశాఖపట్నం వారి కోర్టులో
E.P.No.132/2019 in Dispute No.270/2014

నడుమ / మధ్య : మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్.ఎ.డి. కొత్తరోడ్, విశాఖపట్నం
. . . డిక్రీహోల్డర్ / వాది
మరియు:
శ్రీమతి రెడ్ల పార్వతి మరియు 3 ఇతరులు
. . . జడ్జిమెంటు డెబిటర్స్ / ప్రతివాదులు
JDR-4 : శ్రీ రెడ్ల రాజేష్,
S/o. సత్యనారాయణమూర్తి, ఎస్.బి.ఐ.కాలనీ,
Opposite జడ్జి కోర్టు, ప్రకాశరావుపేట,
విశాఖపట్నం-530020

ప్రకటన

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు అమలులో ఉన్న తేదీ: 29-02-2016న పై నెంబరు (Dispute No. 270/2014) గల వ్యాజ్యములో విశాఖపట్నం జిల్లా ప్రభుత్వ అధికారి (District Registrar) వారు జారీ చేసిన అవార్డు (నిర్ణయం) తాలూకా యావత్తు సొమ్ము వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొను నిమిత్తం C.P.C.Order-21 Rule-54 ప్రకారము మీ యొక్క స్థిరాస్తి (Property Attachment) జప్తు కోరుతూ పై నెంబరు అమలు పై వాది దాఖలు చేసియున్నారు. సదరు అమలు పై కోర్టులో **తేదీ: 19-06-2025 నాటికి** మీకు నోటీసును ఈ పత్రికా ప్రచురణ ద్వారా జారీ చేయు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై తేదీన **ఉదయం 10-30 గంటలకు** హాజరై మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్నను తెలియపరచు కోవలెను. లేనియెడల మీకు ఎట్టి ఆక్షేపణలు లేవని తీర్మానించబడును. మరియు మీ యొక్క స్థిరాస్తిని జప్తు చేయబడును.

వాయిదా తేదీ: 19-06-2025
P.MURALI GOPAL, Y.SUJATHA
J.V.PREMA SAI, Advocates
D.No. 49-19-20, Lalitha Nagar,
Visakhapatnam - 16.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

దీక్షల్లో కూర్చున్న ఉక్కు కార్మికులు

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1547వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, ఉక్కు ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలన్నారు. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను అకారణంగా తొలగించరాదన్నారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని, నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లోనూ దేశాన్ని ముందుకు నడిపించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి దేశాన్ని వెనక్కి నెడుతోందని విమర్శించారు. విశాఖపట్నం వాసులకు పుష్కలంగా ఉపాధి కల్పించే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థ దేశంలో మరెక్కడా లేదన్నారు. స్వప్రయోజనాలు మానుకొని దేశ ప్రయోజనాల కోసం పనిచేయాలని పాలకులకు హితవు పలికారు.

IN THE HON'BLE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSION-I AT VISAKHAPATNAM
C.C. 53/2025

Between:
Sri Geddam Raj Kumar
...Complainant
And:
1) Bajaj Allianz General Insurance Company Ltd., Bajaj Allianz House, Airport Road, Yerwada, Pune-411006
2) Bajaj Allianz General Insurance Company Ltd., #10-1-44/9, 3rd Floor, Peejay Plaza, VIP Road, Siripuram, Visakhapatnam-03
3) S.V. Communications, at 2nd Floor, # 58-1-409,Venkatachala Complex, NAD X Road,Visakhapatnam-09
...Opposite Parties

SUMMONS/NOTICE

To,
OP. No.3: S.V. Communications,
at 2nd Floor, # 58-1-409, Venkatachala Complex, NAD X Road, Visakhapatnam-530009

That the above complainant filed the above complaint to pay TV cost of Rs.25,999/- and Rs.1,00,000/- towards mental agony. The matter stands posted to **26-05-2025** for your appearance, you are hereby called upon to appear before the aforesaid Hon'ble consumer commission-I at **10.30 A.M,** either in person or through an Advocate to answer all the questions, or else the matter will be heardand determined in your absence, ex-parte. (By Order of the Hon'ble Commission-I)

G.T.V.Malleswara Rao & A. Surekha
Advocates, Visakhapatnam
Cell: 9440110819, 8008718748

గ్రామ పంచాయతీ కార్యాలయము - ఏటికొప్పాక

రేఖా నెం. 05/2025 **బహిరంగ వేలం మరియు టెండరు ప్రకటన** **తేదీ.07-05-2025**

అనకాపల్లి జిల్లా, యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామ పంచాయితీకి సంబంధించి యీ దిగువ పనులు 1వ షెడ్యూల్ దాఖలా గుత్తలలో 2025-26 సం॥నకు ఆశీలు వసూలు చేసుకునే హక్కులు పొందుటకు గాను తేది:13-05-2025 మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే మండల పంచాయితీ విస్తరణ అధికారి వారి సమక్షమున బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు యలమంచిలి మండల రెవెన్యూ అధికారి వారి నుండి తేది: 01-05-2025న తర్వాత గల రూ.1,00,000/-లకు తక్కువ కాకుండా సాల్వెన్సీ సర్టిఫికేటు పొంది, గ్రామపంచాయితీకి దాఖలు చేసి, ఆయా గుత్తులకు ఎదురుగా సూచించిన ధరావత్తులు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. మరియు 2వ షెడ్యూల్ దాఖలా అంశములకు 2025-26 సం॥నకు పంచాయితీ నందు కాంట్రాక్టు పద్ధతిపై పనులు నిర్వహించుటకు స్టీల్ టెండర్‌ను తేది: 13-05-2025న కోరుచున్నారు. ఆసక్తి గల వారు మిగతా ఇతరములు కార్యాలయం పనిచేసే వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు-1

క్రమ సంఖ్య	గుత్తుల వివరము	కాలపరిమితి	ధరావత్తు సొమ్ము రూ॥లు	అదనపు ధరావత్తు రూ
1.	వారపు సంతలో అశీలు వసూలు హక్కు	2025-26	5000/-	20,000/-
2.	రోజువారి మార్కెట్‌లో ఆశీలు వసూలు హక్కు	2025-26	5000/-	20,000/-
3.	కార్ల స్టాండ్ ఆశీలు వసూలు హక్కుల	2025-26	1000/-	2,000/-
4.	కబేళాలు ఆశీలు వసూలు హక్కు	2025-26	1000/-	2,000/-

క్రమ సంఖ్య	టెండరు అంశములు	కాలపరిమితి	ధరావత్తు సొమ్ము రూ॥లు
1.	గ్రామ పంచాయితీ పరిధిలో రోజువారి పారిశుధ్య పనులు నిర్వహించుటకు మనుషులను సప్లయి చేయుటకు 13 మనుషులను సప్లై చేయుట	2025-26	రూ.1000/-
2.	గ్రామ పంచాయితీ పరిధిలో రక్షణ మంచినీటి సరఫరా పథకములు నిర్వహణ పనులు చేయుటకు 1 మనిషిని సప్లై చేయుటకు	2025-26	రూ.1000/-
3.	గ్రామ పంచాయితీ పరిధిలో వీధి దీపముల మరమ్మతుల మరియు స్విచ్ ఆన్ ఆఫ్ చేయుటకు 1 మనిషిని సప్లై చేయుటకు	2025-26	రూ.1000/-
4.	గ్రామ పంచాయితీ పి.హెచ్. సామాన్లు బ్లీచింగ్ పౌడర్ సునసం ఫినాయిల్ దోమలు మందు వగైరా సామాన్లు సప్లై చేయుటకు		
5.	గ్రామపంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామాగ్రి ఎల్.ఇ.డి. బుల్బులు, హోల్డర్స్, వైర్ కాయిల్స్, డూములు టేప్‌రోల్స్ వగైరా సామాన్లు కొనుగోలు చేయుటకు	2025-26	రూ.1000/-

ముఖ్య గమనిక: తేది: 13-5-2025 మంగళవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 03.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. ఆశీలు వసూలు హక్కు పొంది వృత్తిదారులు వేలంపాటలు సొమ్మును ప్రభుత్వం వారు నిర్ణయించిన ప్రకారము షరతులతో అగ్రిమెంట్ దాఖలు చేయబడును. కాంట్రాక్టు లేబర్ పనికి హాజరు కాని దినములలో వేతనం నిలుపుదల చేయును. టెండరు ప్రాప్తికి మనుషులను సప్లై చేయబడును.

సం/- శ్రీ ఎస్.కె.ఎస్.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, ఏటికొప్పాక, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా.

సమస్యలతో సతమతం

- సత్యనారాయణపేట కొండవాలులో నివాసితుల కష్టాలు
- నీరివ్వని కుళాయిలతో తాగునీటికి అవస్థలు
- వీధి దీపాలు లేక శిథిల మెట్ల మార్గంలో నిత్యం పాట్లు

మెట్ల మార్గంలో కుళాయి నీటి కోసం ఎదురుచూస్తున్న మహిళలు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండోవార్డు సత్యనారాయణపేట కొండవాలు ప్రాంతంలో కనీస సౌకర్యాలు లేక అక్కడి నివాసితులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ తాగునీటి కష్టాలు షరా మామూలుకాగా, వీధిదీపాలు లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఇక నడకదారి మెట్లమార్గంలో ఇళ్లకు చేరు కోవాలన్న, అత్యవసరం, నిత్యవసరం ఏదైనా వెళ్లలన్నా అగచాట్లు తప్పడం లేదని స్థానికులువాపోతున్నారు.

కుళాయిలున్నా నీటికి కటకటే!

సత్యనారాయణపేట కొండవాలు ప్రాంతంలో 200 పైగా కుటుంబాలు నివాసముంటుండగా, ప్రతి 15 , 20 కుటుంబాలకు ఒక పబ్లిక్ కుళాయి వేశారు. అయితే వేసిన కుళాయిల్లో కొన్ని నడకదారి మెట్లపై పైపులు పడి వేలాడి ఉన్నాయి. వచ్చిన అరకొర తాగునీరు పట్టుకోవడానికి వీలులేని పరిస్థితి .బిందెడు తాగునీరు దొరకడం గగనమని స్థానిక మహిళలు వాపోతున్నారు. ఉదయాన్నే 8 గంటల నుంచి గంట సేపు కుళాయిల ద్వారా నీరు వస్తుందని గురువారం స్థానిక మహిళలు ప్రజాశక్తికి తెలిపారు .భగీరథ మంచి నీటి ట్యాంక్ నుంచి కొండ దిగువున ఉన్న సంప్‌కు నీరు సరఫరా అవుతుండగా, అక్కడ నుంచి కొండపై ఉన్న 5 వేల నీటి సామర్థ్యం కలిగిన సింథటిక్ ట్యాంక్‌కు నీరు చేరి, అక్కడ నుంచి పబ్లిక్ కుళాయిలకు సరఫరా అవుతుంది. ఏటా వేసవిలో తాగునీటి కష్టాలు తప్పడం లేదని స్థానిక మహిళలు వాపోయారు. ఇదే సమస్యను బుధవారం వార్డు కార్పొరేటర్ ద్వారా జివిఎంసి జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

నిర్వహణ లేక ప్రమాదభరితంగా ఉన్న మెట్ల మార్గం

వీధి దీపాలు లేక ఇక్కట్లు

ఇక్కడ వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. రెండు విద్యుత్ స్తంభాలు వేసి వీధి దీపాలను వేయాలని ఎన్నాళ్లగానో మొరపెట్టుకున్నా అతీ గతీ లేదని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతు కు గురైన మెట్ల మార్గంలో చీకటిపడితే రాకపోకలకు నానాఅవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

సరైన నడక దారి లేక అపసోపాలు

ఎనాడో నిర్మించిన మెట్ల మార్గంలో కొండ పైకివెళ్లాలన్నా, కిందకు దిగాలన్నా ఇబ్బందులు పడుతున్నామని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఎప్పటినుంచో మరమ్మతుకు నోచుకోని మెట్లపై జారి పడి గాయాల పాలైన సందర్భాలున్నాయని అంటున్నారు.

వీధి దీపాలు వేయాలి

కొండపై రెండు విద్యుత్ స్తంభాలు వేసి వీధి దీపాలు అమర్చాలి. చీకట్లో వచ్చి పోయేందుకు ఇబ్బందులు పడుతున్నాం. మెట్ల మార్గంలో పడి గాయాలైన సందర్భాలు న్నాయి.

- గోవాడ రామలక్ష్మి

దాహార్తితో ఇబ్బందులు

కుళాయిల ద్వారా ఒక్కో కుటుంబానికి బిందెడుకు మించి నీరు రావడం లేదు. ఎండలు మండుతున్న నేపథ్యంలో సరిపడా తాగునీరు సరఫరా చేయాలి

- సిద్దాబత్తుల చిన్నమ్మలు

మెట్ల మార్గం బాగు చేయాలి

ఇప్పుడున్న మెట్ల మార్గంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఏ చిన్న అవసరానికైనా కిందికి వెళ్లాలన్నా, పైకి రావాలన్నా అవస్థలే. మెట్ల మార్గం బాగుచేయాలి.

- గిడుతూరి ఆదిలక్ష్మి

ఇంటింటికీ కుళాయిలు ఎపుడో?

ఏళ్లతరబడి కొండవాలులో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. ఇంటింటికీ కుళాయిల ప్రకటన అమలుకు నోచుకోవడం లేదు. బంధువులొస్తే కేన్లతో నీరు తెచ్చుకోవాలి

- చొప్పా కొండమ్మ

నేరాలు ఘోరాలు

వివాహిత అదృశ్యం

రుక్షాన కాటూన్

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని దుక్కవానిపాలెం సమీపంలో నివాసముంటున్న వివాహిత అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందింది. వివరాలివి. బిహార్‌కు చెందిన రుక్షాన కాటూన్ (25) దుక్కవానిపాలెం వద్ద నివాసముంటోంది. ఆమెకు వివాహం కాగా, భర్త ఢిల్లీలో ఉండడంతో మూడేళ్ల బాబుతో కలిసి తన తల్లి వద్ద ఉంటూ, ఒక ప్రయివేటు పాఠశాలలో పనిచేస్తోంది. గతనెల 10న మార్కెట్‌కు వెళ్తానని కుమారుని తీసుకొని ఇంటి నుండి వెళ్ళిన రుక్షాన, ఇంటికి తిరిగి రాలేదు. బంధుమిత్రుల ఇళ్లలో వాకబ్ చేసినా ఎటువంటి ఫలితం లేకపోవడంతో తల్లి షకీలా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది .పోలీసులు కేసు నమోదు చేశారు. వివాహిత ఆచూకీ తెలిసినవారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, లేదా 7416284831 నెంబరుకు సమాచారమివ్వాలని కోరారు.

స్వదేశీ మత్స్యకారులతో భేటీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాటితూరు గ్రామ సాంప్రదాయ స్వదేశీ మత్స్యకారుల జీవన విధానం, మత్స్యసాగులో మెలుకువలు, రవాణా, వ్యాపార సూత్రాలపై బీహార్ రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్ అభిషేక్ రంజన్ ఆధ్వర్యంలోని బృందం పరిశీలించింది. గురువారం తాటితూరులో పర్యటించి గ్రామంలోని రైతు సేవాకేంద్రంలో స్థానిక మత్స్యకారులతో సమావేశమై పలు అంశాలను వివరించారు. అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మత్స్యశాఖ విశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు లక్ష్మణరావు మాట్లాడుతూ, మత్స్యకార సహకార సంఘాల నియమ నిబంధనలు, కార్యకలాపాలు, విధి విధానాలను వివరించారు.స్థానిక స్వదేశీ మత్స్యకారులు చేపలు సాగు పద్ధతులు, ఎదుర్కొనే సమస్యలపై బీహార్ రాష్ట్ర మత్స్యశాఖ అధికారుల బృందం అడిగి తెలుసుకుంది. అనంతరం జివిఎంసి నాలుగో వార్డు మంగమారిపేట వద్ద ఉన్న ఆర్‌జిసిఎను సందర్శించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ రిటైర్డ్ జెడి కె ఫణిప్రకాష్, నైపుణ్యత శిక్షణ కేంద్రం అధికారి ఎకె రెడ్డి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎం విజయకృష్ణ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డి.లావణ్య, మత్స్య శాఖ సహాయకులు సుమంజలి పాల్గొన్నారు. ముందుగా బీహార్ అధికారుల బృందానికి తాటితూరు మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు సింగిడి అప్పలరాజు స్వాగతం పలికారు

బాల్య వివాహ రహిత విశాఖ లక్ష్యం

ప్రజాశక్తి-సీతమ్మధార : బాల్య వివాహ రహిత విశాఖ ప్రతిఒక్కరి లక్ష్యం కావాలని మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంశున్నీసా బేగం అన్నారు గురువారం అప్‌హోల్డ్ సంస్థ 'యాక్సిస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ అనే ప్రాజెక్ట్‌లో భాగంగా విశాఖ పౌరగ్రంథాలయంలో పలు ధార్మిక సంఘ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బాల్యవివాహాలు నిషేధంలో ధార్మిక సంఘాలు ముఖ్య పాత్ర పోషించా లన్నారు. మైనార్టీ సంక్షేమ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ మునీర్ మాట్లాడుతూ బాల్య వివాహాల అనర్థాలపై ప్రజలను చైతన్యపరిచి, వాటి నిర్మూలనకు అప్హోల్డ్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాము భాగస్వాములౌతామన్నారు.

పురోహిత సంఘం ప్రతినిధి ఆర్ రామారావు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని దేవాదాయశాఖ ద్వారా తమకు నిర్దిష్టమైన ఆదేశాలు వచ్చాయని, వాటికి కట్టుబడి తాము వ్యవహరిస్తున్నామన్నారు. క్రిస్టియన్ సమాజ ప్రతినిధులు ఇమ్మాన్యుయేల్, సువర్ణరాజు మాట్లాడుతూ బాల్యవివాహాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సాహించ బోమన్నారు. సూర్యకిరణ్ మాట్లాడుతూ, సమాజంలో విద్యను ప్రోత్సాహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా బాల్యవివాహాల నిర్మూలనకు తమవంతు కృషి చేస్తామన్నారు. యాక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ జి డేవిడ్‌రాజు మాట్లాడుతూ తమ సంస్థ విశాఖ జిల్లాలో అన్ని విద్యాసంస్థల్లో బాల్యవివాహాల నిషేధంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం బాల్యవివాహాలను నియంత్రిస్తామని ఆయాసంస్థల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. అప్‌హోల్డ్ సంస్థ సిబ్బంది చక్రవర్తి, కెవై.రత్నం పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి

రుణ చెక్కులను అందజేస్తున్న బ్యాంకు డిజిఎం నరసింహ కుమార్

ప్రజాశక్తి -ఆనందపురం: స్వయంసహాయక సంఘాలు, రైతులు, వ్యాపారస్తులకు అవసరమైన అన్ని రకాల రుణాలను యూనియన్ బ్యాంక్ ద్వారా అందిస్తున్నట్లు బ్యాంక్ డిజిఎం నరసింహ కుమార్ తెలిపారు. గురువారం ఆనందపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తక్కువ వడ్డీకే వివిధ రుణాలను అందిస్తుందన్నారు. వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు సక్రమంగా చెల్లిస్తే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. వ్యవసాయ రుణాలను రూ. పది లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచామని, తక్కువ సమయంలో వ్యవసాయం, బంగారం తాకట్టు రుణాలు అందిస్తామన్నారు. రూ.లక్ష విలువైన బంగారానికి రూ.85వేలు వరకు తక్కువ వడ్డీకి రైతులకు రుణాలిస్తామన్నారు. భూపత్రాలను సమర్పించి రైతులు వ్యవసార రుణాలను పొందవచ్చన్నారు. తీసుకున్న రుణాలను ఏడాదిలోపు వడ్డీతో చెల్లిస్తే అత్యవసర రుణాలిస్తామని, కిసాన్ తత్కాల్ పథకం ద్వారా 50శాతం రుణాలు పొందవచ్చన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా సున్నా వడ్డీ రాయితీతో రుణాలు అందిస్తామని, కౌలు రైతులకు నిర్దేశిత మార్గదర్శకాల మేరకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు.కార్యక్రమంలో ఎజిఎం పీయూష్, బ్రాంచ్ మేనేజర్ ఉమాపతి, మండల వ్యవసాయ అధికారి సంధ్యారత్నప్రభ, ఎపిఎం ఆదినారాయణ, ఫణికుమారి, భాస్కర్, చీఫ్ మేనేజర్ క్రెడిట్ అబ్దుల్ అలీమ్, శ్రీనాదు నారాయణరావు, కె.రెడ్డిబాబు, మీసాల సత్యనారాయణ, సూర్యనారాయణ, వెంకటరావు, అప్పలనాయుడు శ్రీను పాల్గొన్నారు.

సర్వేలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని రేవిడి, పాండ్రంగి గ్రామపంచాయతీ గ్రామాల్లో గురువారం ఎంపిడిఒ ఎం.విజయకుమార్ ఆకస్మికంగా పర్యటించారు. ప్రభుత్వ కార్యక్రమాల సర్వే తీరు, పురోగతిని పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామ.పంచాయతీలో రికార్డులను పరిశీలించారు.

రేపటి నుంచి సివిల్ కోర్టులకు వేసవి సెలవులు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఈనెల 10 నుంచి వచ్చేనెల 13 వరకు ప్రధాన జిల్లా, అదనపు జిల్లా న్యాయమూర్తులకు, సివిల్ సీనియర్ డివిజన్ న్యాయస్థానాలకు వేసవి సెలవులు. ఈ మేరకు ప్రత్యేక కోర్టులకు వేసవి సెలవులు ప్రకటిస్తూ గురువారం ఎపి హైకోర్టు రిజిస్ట్రార్ విజిలెన్స్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని అన్ని జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ న్యాయస్థానాల పరిధిలోని అత్యవసర కేసులను మొదటి విడతలో నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం నాగేశ్వరరావు అర్జంట్ అవుట్ ఆఫ్ ఆర్డర్ కేసులను విచారణకు స్వీకరిస్తారు. రెండో విడతగా అదనపు ఫ్యామిలీ న్యాయస్థానం అర్జంట్ కేసులను విచారణ చేస్తారు. కాగా జూనియర్ డివిజన్ సివిల్ న్యాయస్థానాలకు ఈనెల 19 నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి.

స్క్రాప్ దుకాణం దగ్ధం

ప్రజాశక్తి -ఆనందపురం :మండలంలో గుడిలోవ వద్ద జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చెత్త దుకాణం గురువారం అగ్నిప్రమాదంలో కాలి బూడిదైంది. సమీపంలో ఉన్న తోటలో అగ్నిమంటలు రేగా, అవి వ్యాపించి పక్కనే ఉన్న స్క్రాప్ దుకాణానికి అంటుకోవడంతో అందులోని సామాగ్రిని బూడిదయ్యాయి. అందిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. స్క్రాప్ దుకాణానికి మంటలు అంటుకోవడంతో పెద్దఎత్తున దట్టమైన పొగలు రేగంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. వేసవికాలం దృష్ట్యా అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి

• సిపిఎం ఆధ్వర్యాన సంతకాల సేకరణ

సంతకాల సేకరణలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- మాధవధార : కంచరపాలెం ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం కంచరపాలెం జోన్ కార్యదర్శి బి.ఈశ్వరమ్మ కోరారు. గురువారం ఊర్వశి జంక్షన్ వద్ద సిపిఎం కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బి ఈశ్వరమ్మ మాట్లాడుతూ, కంచరపాలెం ఊర్వశి జంక్షన్ వద్ద సిగ్నల్ లైట్లు సరిగా వినియోగించకపోవడం, ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హైవే రోడ్డు నుండి ఊర్వశి జంక్షన్ వైపు, అలాగే ఐటిఐ జంక్షన్ నుండి కంచరపాలెం వైపు వెళ్లే వాహనాల రద్దీతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ కంట్రోల్ చేసి ప్రమాదాలను నియంత్రించాలన్నారు ఊర్వశి జంక్షన్ వద్ద రోడ్డు స్పీడ్ బ్రేకర్లు ఎత్తు పెంచాలని , ట్రాఫిక్‌పై అవగాహనకు మైక్ ప్రచారం చేయాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.సోమేశ్వర రావు పి.రామారావు, ఎం.ఈశ్వరరావు, బి.సింహాచలం, సిహెచ్ రాజా, జి.రామ్‌కుమార్ పాల్గొన్నారు,

సామాజిక సేవలో ముందుండాలి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : .వర్తకులు సామాజిక సేవలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం కొత్త గాజువాక మార్కెట్ వద్ద హోల్ సేల్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని అనేక సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడంపై హర్షణీయమన్నారు. కొత్త గాజువాక మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, విల్లూరి శ్రీనివాస్, మద్దాల రామారావు, జయంతి సత్యనారాయణ, కె తాతబాబు, ఎస్‌విఎస్ సోమేష్, డి శ్రీనివాస్, సిపిఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉక్కునగరం:ఈ నెల 10,11 తేదీలలో విశాఖ నగరంలో సిపిఐ 25వ జిల్లా మహాసభలు జరగనున్నాయని ఆ పార్టీ నాయకులు తాండ్ర కనకరాజు, ఎల్లెటి శ్రీనివాస్, జి. ఆనంద్ తెలిపారు. గురువారం ఉక్కు సెంట్రల్ స్టోర్స్ వద్ద జిల్లా మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కును ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగించాలని, నాలుగు లేబర్‌కోడ్‌గా మారుస్తున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై జిల్లా మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. కార్యక్రమంలో ఉక్కు ఏఐటియుసి అధ్యక్షులు కెఎస్ఎన్ రావు,, డొక్కా నర్సింగరావు, జి.జయ, డివి. నాగబాబు, బిఎంఎల్ నాయుడు, డి.దేముడు, శ్రీనివాస్, శివ, తేజ పాల్గొన్నారు.

పండుగలా మేడే వారోత్సవం

• అలరించిన విసిసి చిన్నారుల నృత్య ప్రదర్శనలు

మేడే వేడుకల్లో ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న విసిసి చిన్నారులు

ప్రజాశక్తి- ములగాడ: సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో 59వ వార్డు నెహ్రూనగర్, 62వ వార్డు త్రినాధపురంలో మేడే వారోత్సవాలను పండుగలా జరుపుకున్నారు. నిర్వహించిన వేడుకలు అలరించాయి. క్రాంతినగర్,త్రినాధపురం, బాపూజీ కాలనీల్లో విసిసి బాలలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా 59 వ వార్డు నెహ్రూనగర్‌లో లక్ష్మణ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే మేడే పండుగ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించి, వారికి ఆశీస్సులు అభినందనలు అందజేశారు. కార్మికులు ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు, చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాయాలని చూస్తోందని, మేడే స్ఫూర్తితో వాటిపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. పిలుపునిచ్చారు, 62 వార్డులో కె.పెంటారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి నరేష్, ఎస్.వాసు, బి ప్రసాద్, అర్జునరావు, గంట దాసు, వి.నీలయ్య, 59 వ వార్డులో జె. రామునాయుడు, యు రాజు, దుర్గారావు, ఈశ్వరరావు, పైడి నాయుడు, శ్రీను, ప్రశాంత్, రామకృష్ణ, ప్రజానాట్యమండలి కళాకారులు వై గంగాధర్, బి సూరిబాబు, డి రాము, విసిసి చిన్నారులు ఇ.చాతుర్య, చిన్మయి, అలేఖ్య, సాయి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి

• ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూర్యప్రకాశ్

బాధ్యతలు స్వీకరిస్తున్న సూర్యప్రకాశ్

ప్రజాశక్తి- సీతమ్మధార : గృహ, వాణిజ్య, వ్యవసాయ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తానని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ టివి సూర్యప్రకాష్ అన్నారు. గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆపరేషన్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి విద్యుత్ పంపిణీ వ్యవస్థలో అతి కీలకమైన ఆపరేషన్ విభాగానికి డైరెక్టర్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 1986లో ఎపిఎస్ఇబి, కెటిపిఎస్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరిన సూర్య ప్రకాష్ వివిధ విభాగాల్లో పనిచేసి, 2021లో చీఫ్ జనరల్ మేనేజర్‌హోదాలో ఉద్యోగ విరమణ చేసారు. 1994 నుంచి 2011 వరకు ఆపరేషన్ విభాగంలో ఎఇఇ, డిఇఇ, ఎడిఇ హోదాలో ఉభయ గోదావరి జిల్లాలలోని నరసాపురం, పాలకొల్లు, భీమవరం, రాజమండ్రి ప్రాంతాలలోను, ఏలూరు, విశాఖపట్నం, రాజమండ్రి సర్కిళ్లలో 2021 వరకు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేశారు. ఆపరేషన్స్ విభాగంలో పనిచేసిన అనుభవంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతోపాటు రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం త్రీఫేజ్ విద్యుత్ అందించేందుకు కృషి చేస్తానన్నారు. సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాష్‌ను సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు డి.చంద్రం, టి వనజ అభినందించారు. సంస్థ సిజిఎంలు, ఉద్యోగులు, పలు యూనియన్, ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించండి

• ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆర్‌జెడి సూచన

మాట్లాడుతున్న విద్యాశాఖ ఆర్‌జెడి విజయభాస్కర్

ప్రజాశక్తి -గాజువాక : విద్యాహక్కు చట్టం ద్వారా ప్రయివేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లలో ఉచిత ప్రవేశాలను విధిగా కల్పించాలని పాఠశాల విద్యా ప్రాంతీయ సంచాలకులు బి విజయభాస్కర్ సూచించారు. గురువారం గాజువాక అపిల్ ఐ స్కూల్ ఆవరణలో గాజువాక, పెదగంట్యాడ మండలాలలోని ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాఠశాలల నిర్వహణపై పలు సూచనలు చేసారు. ఆర్‌టిఇ చట్టం ద్వారా ఉచిత ప్రవేశాలకు అనుమతించాలని, వారి ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫారం - ద్వారా ప్రతిపాదనల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో సకాలంలో అందించాలని సూచించారు. మార్కులు లేదా చెల్లించే ఫీజు ఆధారంగానో విద్యార్థులపై వివక్ష చూపరాదని, అందరినీ సమానంగా చూడాలని సూచించారు. డిఇఒ ఎస్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ కూడా ప్రభుత్వ విద్యావ్యవస్థలోని భాగమేనని, ప్రభుత్వ సూచనలు, ఆదేశాలను వారు కూడా విధిగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.పాఠశాల నిర్వహణకు అన్ని ప్రధాన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల పూర్తి వివరాలు ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లోనూ సకాలంలో పొందుపరచాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, గాజువాక, పెద్దగంట్యాడ ఎంఇఒలు ఎం.సునీత, విశ్వనాధం, రమణాజీ , జిప్సా సంఘ నాయకులు పి భాస్కరరావు, బి శ్రీనివాసరావు, ఎం. బాబురావు 150 మంది వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు పెయింటింగ్ బహూకరణ

పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి -భీమునిపట్నం : సిఎం చంద్రబాబునాయుడు సుదీర్ఘ రాజకీయ జీవితంలోని ఎనిమిది ముఖ్యఘట్టాలతో రూపొందించిన కేన్వాస్ పెయింటింగ్‌ను గురువారం స్థానిక యువత వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రికి బహూకరించారు. జివిఎంసి రెండోవార్డు తగరపువలస ఆదర్శనగర్‌కు చెందిన చెట్టి అశోక్ చక్రవర్తి కన్వీనర్‌గా ఉన్న లో ఆర్‌ఎస్ విన్నీ పాత్రో, రాజా రమేష్, కె వెంకటేశ్వర్లు, విశ్వనాథం, చిత్రకారులు ఆనంద్, దినేష్ కుమార్‌లతో కూడిన ఎనిమిది సభ్యుల బృందం ఈ కాన్వాస్ పెయింటింగ్‌ను రూపొందించారు.8 అడుగుల వెడల్పు, 4 అడుగుల పొడవుతో ఆకర్షణీయమైన పెయింటింగ్‌ను చూసి సిఎం చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారని, కన్వీనర్ అశోక్‌చక్రవర్తితోపాటు బృందంలోని సభ్యులను సిఎం అభినందించారని ఎక్సానిక్స్ సంస్థ వ్యవస్థాపకుడైన బృందం కన్వీనర్ అశోక్‌చక్రవర్తి తెలిపారు. చంద్రబాబు యుక్తవయస్సు నాటి నుంచి నేడు సిఎం హోదాతో కూడిన ఘట్టాలతో వీరు గీసిన చిత్రానికి చంద్రబాబు ప్రశంసలు అందజేశారు.

బాధిత కుటుంబానికి చేయూత

సాయం అందజేస్తున్న సురేష్ యాదవ్

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి 59వ వార్డు లికార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ మానవత్వాన్ని చాటుకుని, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. వివరాలివి.

గాజువాక డిపో వద్ద ఎస్.ప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి వాటర్ ట్యాంక్‌లో పడి మృతి చెందాడు విషయం తెలుసుకున్న వెంటనే వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్‌యాదవ్ అక్కడికి చేరుకుని, బాధిత కుటుంబసభ్యులకు అండగా నిలిచారు. మృతదేహం దహనసంస్కారాలకు తనవంతు సాయంగా రూ.పది వేలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో బాధిత కుటుంబానికి చేతనైన సాయం చేయాలన్న సంకల్పంతో జనసేన తరపున తానే ఈ సాయం అందించానన్నారు. ఎమ్మెల్యే గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాస్ సహకారంతో ప్రజలకు ప్రభుత్వపథకాలు అందించేందుకు కృషి చేస్తానని,బాధితులకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జగ్గం శ్రీను, మోహన్, ఆకుల శ్రీను, పాపినాయుడు, యోగేష్, దుబాయ్ శ్రీను, రాజు, టిటి ఎస్ శ్రీను, కెవి.నాయుడు, కోరాడ లక్ష్మి, ఎదురు సత్యనారాయణ, టిడిపి నాయకులు దేవర ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ : ఎపిఇపిడిసిఎల్ పిఎం.పాలెం సెక్షన్ పరిధిలోని ఎడిఎ విడిసిఎ స్టేడియం దరి 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి ధర్మపురి ఫీడర్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపులు, ఇతర నిర్వహణ పనుల దృష్ట్యా ఈనెల 9న శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంస్థ ఆపరేషన్స్ విభాగం ఇఇ పోలాకి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ధర్మపురి కాలనీ, బింద్రానగర్, తారకరామ నగర్, మిథిలాపూర్, ఉడా కాలనీ, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

పలు చోట్ల ప్రచారం, నోటీసులు అందజేత, పోస్టర్ ఆవిష్కరణలు

కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నేత గనిశెట్టి

ప్రజాశక్తి-పరవాడ

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదానికి గురువారం లంకెలపాలెం జంక్షన్‌లో కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం సవరించి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని తెలిపారు. వీటిని మార్చి నెల నుండి అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, దీనిని నిరసిస్తూ దేశంలోని కార్మిక, రైతు సంఘాలు 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి. దేవుడు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక : దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెపై మునగపాక పిఎసిఎస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దుతో పాటు 17 అంశాలతో చార్ట్ ఆఫ్ డిమాండ్స్ సాధన కోసం జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.బ్రహ్మాజీ, ఏ.రామలక్ష్మి, ఆశా, మిడ్డేమీల్స్ నాయకులు, వివోఏలు, వీఆర్ఏలు, అంగన్వాడీ సంఘం నాయకులు పార్వతి, శాంతి, సన్యాసిరావు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : పంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 20న సమ్మె చేస్తున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి ఈ నాయుడు బాబు తెలిపారు. పంచాయతీ సిబ్బందికి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఇచ్చిన విధంగా రూ.21వేలు నెల వేతనం ఇవ్వాలని, టెండర్ విధానాన్ని రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు ఇతర డిమాండ్లపై సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ అప్పలరాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు జి అప్పారావు, ఈశ్వర్‌రావు, గాలి అప్పారావు, నాయకులు గండి నాయనబాబు, ఎర్ర దేవుడు, వనము సూర్యనారాయణ పాల్గొన్నారు.

అనకాపల్లి : ఈ నెల 20 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బేవరేజెస్ హమాలీలు ఏప్రిల్ 1 నుంచి కొత్త రేట్లు పెంచి అమలు తదితర డిమాండ్లపై భాగస్వాములు కావాలని హమాలీ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ పిలుపునిచ్చారు. సమ్మె నోటీసును ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ అధ్యక్షులు, జె కనక రమణ, కార్యదర్శి కే కొండలరావు, గంటా శ్రీరామ్ ఆధ్వర్యంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమారికి నోటీసు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జి.మణిరాజు, సూరి నాయుడు, టి.పైడిరాజు, అప్పల రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : ఈ నెల 20న తలపెట్టిన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మద్దిలపాలెం, ఆరిలోవ, మధురవాడ జోన్ కమిటీల ఆధ్వర్యాన గురువారం సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. మద్దిలపాలెంలోని సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శులు పి.వెంకటరావు, డి.అప్పలరాజు మాట్లాడారు. లేబర్ కోడ్స్ అమలైతే కార్మికవర్గానికి జరిగే నష్టాన్ని వివరించారు. కార్యక్రమంలో నాయకులు నరేంద్ర కుమార్, రాజ్ కుమార్, ఐసి.నాయుడు, ఎ.సింహాచలం, లక్ష్మణరావు, వెంకటరమణ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మల్కాపురంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు

ములగాడ : ఈనెల 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. గురువారం మల్కాపురం సిఐటియు కార్యాలయంలో జాతీయ సమ్మె పోస్టర్‌ను సిఐటియు జిల్లా నాయకులు ఎం జగ్గునాయుడు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె సత్యనారాయణ, వైఎస్‌ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఆర్ అనిల్‌కుమార్, భీమ్ షాప్ ట్రేడ్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ధనుంజయ్, రామచంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యాజమాన్యాలకు బానిసలను చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, జోన్ నాయకులు పి.పైడిరాజు, ఎ.సత్యారావు, ఐఎన్‌టియుసి నాయకులు ఎస్.తాతబాబు పాల్గొన్నారు.

సమ్మెలో ఉపాధి హామీ కూలీలు భాగస్వాములు కావాలి

దేవరాపల్లి : ఉపాధి హామీ చట్టం పరిరక్షణ, పెండింగ్ బకాయిలు చెల్లింపు, కనీస వేతనం రూ.600, ఏడాదికి 200 పని దినాలు తదితర డిమాండ్ల కోసం ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి హామీ కూలీలు భాగస్వాములు కావాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న పిలుపునిచ్చారు. మండలంలోని మారేపల్లి, రైవాడ, పెదనందిపల్లి, చిననందిపల్లి, కాశీపురం, గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలకు గురువారం వెంకన్న వెళ్లి కూలీలతో మాట్లాడారు. సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళు, పనిముట్లు, టెంట్లు, పే స్లిప్‌లు, మేట్లకు రూ.5 పారితోషికం, ప్రమాద బీమా రూ.5 లక్షలు తదితర డిమాండ్ల సాధనకు సమ్మెలో పాల్గొవాలని కోరారు.

ఎంపిడిఒ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇస్తున్న దృశ్యం

బేవరేజెస్ డిపో మేనేజర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వెంకన్న

జిల్లా జడ్జి నరేష్‌కు మొక్క ఇస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

జిల్లా జడ్జిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జ్ వి.నరేష్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీపై అనకాపల్లి వచ్చిన జిల్లా జడ్జ్‌ను తొలిసారిగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయం చట్టం అమల్లో సమన్వయంతో ముందుకెళ్లాలని పలు అంశాలపై చర్చించారు.

మూతబడ్డ సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో మూతపడ్డ సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని, రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5, 6 తేదీలలో ఎలమంచిలిలో జరిగిన జిల్లా రెండవ మహాసభలో పలు తీర్మానాలు చేసినట్లు చెప్పారు. తాండవ, శారద జలాల పరిరక్షణ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల అటవీ బంజర భూములు, ప్రభుత్వ భూములలో గిరిజనులకు పట్టాలు వంటి సమస్యలపై పోరాటాలు చేయాలని తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, అనకాపల్లి మండల కార్యదర్శి వియ్యపు రాజు పాల్గొన్నారు.

మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఎస్‌పి తుహిన్ సిన్హా చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సబ్ డివిజన్ కార్యాలయంలో హోంగార్డుగా పని చేస్తున్న అర్జులు నారాయణ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో అతని భార్య అర్జులు పార్వతమ్మకు అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు డ్యూటీ అలవెన్స్ సహా ఇతర ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం రూ.4,26,385 చెక్కును ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో ఏవో శ్రీ ఏ.రామ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్ పాల్గొన్నారు.

మట్టి దిబ్బల తొలగింపు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని రావాడ పంచాయతీ పరిధి గొల్లగుంట గ్రామంలో ప్రధాన మార్గం గుండా రోడ్డుపై అడ్డంగా ఉన్న మట్టి దిబ్బలను గురువారం స్థానిక సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, పంచాయతీ కార్యదర్శి అనురాధ దగ్గరుండి కూలీలతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గొల్లగుంట వార్డు సభ్యులు షేక్ ఆలీ, రావాడ ఇంజినీరింగ్ అసిస్టెంట్ శిరీషా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని గవర్ల అనకాపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండో రోజు గురువారం వేసవి విజ్ఞాన శిబిరం ఆకట్టుకుంది. ఈ శిబిరాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. పరవాడ క్రాఫ్ట్ టీచర్ సిహెచ్ జ్యోతిర్మయి దేశభక్తి గీతంతో ప్రారంభించారు. విద్యార్థులకు పేపర్‌తో వివిధ కళాకృతులు, బొమ్మలు తయారు చేయడం నేర్పించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా చిల్డ్రన్ క్లబ్ కన్వీనర్ బి.ఉమామహేశ్వరరావు, కె.రామలక్ష్మి, ఆళ్ల మహేశ్వరరావు, ఆళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న చిన్నారులు

న్యాయ సహాయకుల కోసం దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -అనకాపల్లి : జిల్లాలోని ప్రజలకు సలహాలతో పాటు తగిన న్యాయ సహాయం చేయాలని ఉద్దేశంతో న్యాయ సహాయకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయ సేవ సేవాధికార సంఘం అధ్యక్షులు, పదవ అడిషనల్ జిల్లా జడ్జ్ వి నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 లోగా తమ దరఖాస్తులను ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, విద్యార్హతలు సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజు ఫోటో, స్టాంపు సైజు ఫోటో, సంబంధిత పత్రాలు అనకాపల్లి కోర్టులో ఉన్న మండల న్యాయ సేవాధికార సంఘ కార్యాలయంలో అందజేయాలని కోరారు. కనీసం పదవ తరగతి చదివి ఉండి, వివిధ సేవా సంస్థల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఎటువంటి పారితోషం కానీ జీతం కానీ చెల్లించడం ఉండదని పేర్కొన్నారు. సంవత్సర కాలానికి నియమించబడ్డ పారా లీగల్ వాలంటీర్లుగా ఉంటారన్నారు.

అనకాపల్లిలో భారీ నిరసన ప్రదర్శన చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

కళ్లకు నల్ల రిబ్బన్లతో సిహెచ్‌ఒల భారీ నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-అనకాపల్లి : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు 11 రోజులుగాఉ సమ్మె చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ ఆందోళనను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న తమ పట్ల చిన్నచూపు తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మానవత్వంతో పరిశీలించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సిహెచ్‌ఒలు పాల్గొన్నారు.

సిహెచ్‌ఒలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే..

విశాఖ కలెక్టరేట్ : వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్‌లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయాల్సిందేనని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రజ్ఞ డిమాండ్ చేశారు. సమస్యలపై తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 11వ రోజైన గురువారమూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిహెచ్‌ఒలను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో మౌనిక, గీత, అనురాధ, స్వాతి, అరుణ, అమిత పాల్గొన్నారు.

'సేఫ్ స్టే' మొబైల్ యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజల భద్రత కోసం అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజల రక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న లక్ష్యంతో "సేఫ్ స్టే" (సముదాయాలను మెరుగైన నిఘాతో రక్షించటం) అనే ప్రత్యేక మొబైల్ యాప్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా హోటళ్లు, లాడ్జీలు, ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లలో తలదాచుకుంటున్న అతిథుల వివరాలను సురక్షితంగా నమోదు చేయవచ్చని తెలిపారు. తద్వారా, వారికి నేర చరిత్ర ఉన్నదా లేదా అనే విషయాన్ని పోలీసు డేటాబేస్‌తో సరిపోల్చి, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకునే వీలుంటుందని తెలిపారు. నేరాలు అడ్డుకునే దిశగా కీలక పాత్ర పోషించనుందని ఎస్పీ చెప్పారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. "సేఫ్ స్టే" యాప్ వినియోగ విధానం, దాని అమలు సంబంధిత మార్గదర్శకాలు, తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లాలోని అన్ని హెూటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌ల్లో ఈ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సైబర్/సోషల్ మీడియా సెల్ ఇన్‌స్పెక్టర్ బెండి వెంకటరావు, ఎస్సై సురేష్ బాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యాప్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ఆగ్రోఫారెస్ట్రీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆగ్రో ఫారెస్ట్రీపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : జాతీయ ఆగ్రోఫారెస్ట్రీ దినోత్సవం సందర్భంగా రుషిల్ డెకోర్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్.శివరాంపురంలో గురువారం ఆగ్రో ఫారెస్ట్రీపై రైతులకు అవగాహన కల్పించారు. యూకలిప్టస్ క్లోనల్ ప్లాంటేషన్ మోడల్స్‌పై రైతులకు తెలియజేశారు. క్లోనల్ యూకలిప్టస్ ప్లాంటేషన్లు భూమి ఉత్పత్తిని ఎలా పెంచుతాయో, అగ్రోఫారెస్ట్రీ మోడల్స్ ద్వారా స్థిరమైన ఆదాయాన్ని ఎలా వస్తుందో వివరించారు. అగ్రోఫారెస్ట్రీ వ్యవస్థల్లో క్లోనల్ యూకలిప్టస్ ద్వారా ఆర్థిక, పర్యావరణ, వ్యవసాయ ప్రయోజనాలను పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జికేష్ భాయ్ ఠక్కర్, ప్లాంట్ హెడ్ ఏకే.రాయ్, హెడ్ ఆఫ్ రా మెటీరియల్ అండ్ ప్లాంటేషన్స్ పి. వెంకటేశ్వరరావు, వుడ్ కాంట్రాక్టర్ మొల్లెటి వాసు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న సురేంద్ర

ప్రజాశక్తి అనకాపల్లి రూరల్ : స్థానిక సుంకరమెట్ట జంక్షన్‌లోన్న శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో కళ్యాణ మహెూత్సవం సందర్భంగా ఎపి గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ బోడ్డేడ మురళి సురేంద్రను సత్కరించారు. కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం డైరెక్టర్లు మారిశెట్టి శంకరావు, పొలిమేర ఆనంద్, వేగి కృష్ణ, పీలా శ్రీనివాసరావు, ఎండకుర్తి అప్పలరాజు, శంకరావు, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రసన్న వినాయకుని ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి పంచాయతీ శివారు శ్రీకృష్ణకాలనీలో శ్రీప్రసన్న వినాయకుని ఆలయాన్ని గురువారం ప్రారంభించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవింద గుడి నిర్మాణానికి రూ.1.50లక్షలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మాజీ సర్పంచులు రాయవరపు సాంబమూర్తి, బొడ్డు చిన వెంకటరావు, పెద్దాడ వెంకటరమణ, వార్డ్ మెంబర్ ఎలమంచిలి సతీష్, శ్రీకృష్ణ యూత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మేయర్ దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ పీలా శ్రీనివాసరావుని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా కమిటీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. జీవీఎంసీ ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు దీనిపై మేయర్ పీలా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి, దశల వారీగా ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తుంపాల వెంకట రమణ, నక్కా శ్రీనుబాబు, పెనుమత్స కష్ణరాజు, కోట్నీ రాంబాబు, ఆరిపాక రాజా రమేష్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

మేయర్ పీలా శ్రీనివాస్‌ను కలిసిన నేతలు

గుర్రపు గెడ్డ వంతెన నిర్మాణానికి కృషి

స్థానికులతో మాట్లాడుతున్న జనసేన నేత రాజు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట, మండలం. పొట్టిదొరపాలెం శివారులోని గుర్రపు గెడ్డపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్ రాజు. అన్నారు. గుర్రపు గెడ్డను గురువారం ఆయన పరిశీలించారు. రైతుల కష్టాలు తొలగాలంటే వంతెన నిర్మాణం అత్యవసరమని స్థానికులు రాజు దృష్టికి తీసుకొచ్చారు. సుమారు 800 ఎకరాల భూమికి సంబంధించిన రైతులు ప్రతిరోజు గుర్రపు గెడ్డ దాటి తమ వ్యవసాయ కల్లాలకు వెళ్లి వస్తున్నారని స్థానికులు తెలిపారు. తుఫానులు, వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించే గెడ్డ దాటలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాగు దాటే క్రమంలో అనేకమంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, దీని వల్ల ఓ కుటుంబంలో నలుగురు పిల్లలు అనాథలయ్యారని వాపోయారు. దీనికి స్పందించిన రాజు మాట్లాడుతూ ఈ సమస్యను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, ఎంపీ సీఎం రమేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నేతలు అడపా నరసింహమూర్తి, తుమ్మపాల రమేష్, దాడి సూరి నాగేశ్వరరావు, శనివాడ నాయుడుబాబు, యడ్ల రామ్మూర్తి, దొండా సాయి, దొండా సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని భరిణికం గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ కాలువలను గురువారం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో పాల్గొని పారిశుధ్య కార్మికులను సన్మానించారు. పదో తరగతి పరీక్షల్లో గ్రామం నుండి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించి మెమొంటోలు అందజేశారు. గ్రామంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. వారి పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పంచకర్ల ప్రసాద్‌రావు.మాజీ జడ్పిటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసరపు అప్పలనాయుడు, జనసేన మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనువాస్, టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ సర్పంచ్‌లు పెద్దిశెట్టి పూజా శేఖర్, మోటూరు సన్యాసినాయుడు, కన్నూరు దేవి వెంకటరమణ, సిరపరపు అప్పలనాయుడు, బిగిడి రామ గోవింద్, కేఎన్ఆర్, వర్రి పరదేశి నాయుడు, పెద్దిశెట్టి రామారావు, పెద్దిశెట్టి సత్యారావు, వాసంశెట్టి రవి, పెదిరెడ్ల శ్రీను, బొండా నాని, గండి లక్ష్మి, పావని పాల్గొన్నారు.

పైడితల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ.1.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని ఆరిపాక పంచాయితీ శివారు లగిశెట్టిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీపైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గాలిభీమవరం గ్రామ సర్పంచ్ గొర్లి రాజేష్ రూ.1,50లక్షలు విరాళం అందజేశారు. విరాళం అందించిన రాజేష్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అండిబోయిన కోటిరాజు, రెడ్డి శ్రీను,పిల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పండగ మహోత్సవాలు

ప్రజాశక్తి-పరవాడ : పరవాడలో శ్రీముత్యాలమ్మతల్లి పండుగ మహెూత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పైల రామచంద్రరావు, చుక్క రామునాయుడు, పైల అప్పలనాయుడు సత్యవేణి చల్ల కనకరావు, వర్రి పైడం నాయుడు, సిరిపురపు అయ్యబాబు, వర్రి హరి పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని మొగలిపురంలో శ్రీబంగారమ్మ తల్లి పండుగ అనుపు మహెూత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మజ్జిగ, పులిహెూర, ఐస్ క్రీంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గండి రవికుమార్, జనసేన నాయకుడు మేడపాటి రాము, తమరాన సత్యన్నారాయణ, బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, మామిడి శంకర్రావు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల

రీ సర్వే వివరాలు తెలుసుకుంటున్న ఆర్‌డిఒ అయేషా

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పరవాడ

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అనకాపల్లి ఆర్‌డిఓ అయేషా అన్నారు. మండలంలోని రావాడ రెవిన్యూలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను గురువారం ఆమె పరిశీలించారు. రైతులు, భూ యజమానులకు నోటీసులు జారీ, రైతులకు సమాచారంపై ఆరా తీశారు. రీ-సర్వేలో ఇబ్బందులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ, పోరంబోకు భూములు, నీటి వనరులను గుర్తించాలని, రైతుల సమక్షంలోనే కొలతలు వేసి హద్దులు నిర్ణయించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డిఐఓఎస్ వెంకన్న, రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ సురేష్ నాయుడు, మండల సర్వేయర్ శ్రీనివాస్, రావాడ విఆర్‌ఓ సాయి కిరణ్, సచివాలయం సర్వేయర్ అజయ్ కుమార్, రీ-సర్వే బృందం పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాశక్తి-మునగపాక

మండలంలోని మూలపేట గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమం సర్పంచ్ గంగ అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. శ్మశాన వాటిక, గ్రామంలోని పలు వీధులలో పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలను జెసిబి సహాయంతో తొలగించారు. కార్యక్రమంలో ఎల్లపు రాజేశ్వరరావు, భీశెట్టి సాంబశివ, ఆడారి మోహన్రావు, బొడ్డెడ ఆదికుమార్, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, బి శెట్టి నారాయణమూర్తి, ఎల్లపు హైమావతి నాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి -బుచ్చయపేట

రావెప్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం మండలంలోని పి.భీమవరం గ్రామంలో సర్పంచ్ పి.రామునాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామంలో సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్యాలయాలు సద్వినియోగం, సేంద్రీయ వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు ప్రసన్న, మమత, హారిక, ప్రియ, ప్రశాంతి, హేమలత, రైతులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న వ్యవసాయ విద్యార్థులు

భూ సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి- చీడికాడ:మండలంలో కోణాం పంచాయతీలో ఉన్న 14 గ్రామాలకు చెందిన భూ సమస్యలను పరిష్కారం చేయాలని ప్రజా దర్బార్‌లో గురువారం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తికి సిపిఎం మండల కార్యదర్శి దేముడు నాయుడు, కుంబోయిన కన్నబాబు, వంటంగి రాము, చలుగు శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుమారు 250 మంది రైతులు తాత ముత్తాతల నుండి సర్వే నంబర్స్ 240/2పి, 241/8, 237/1, 244/1, 244/2, 238/6, 7, 253/4 238/3పిలో గల భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపారు.1952 నుండి 1956 వరకు జరిగిన రి సర్వేలో చలుగు అప్పల నాయుడు తండ్రి జగన్నాథ లేటు పట్టా నెంబర్ 3 లో కోనాం రెవిన్యూ కి చెందిన సుమారు 2,136 ఎకరాలు పైగా రాజుల కాలం లో ముత్తాదారు గా ఉన్న సదరు వ్యక్తి పేరు పై 10-1న నమోదైనట్లు తెలిపారు. గతంలో ఈ భూములపై జగన్నాధపురం గ్రామస్తులు 1987వ సంవత్సరంలో చోడవరం సివిల్ కోర్ట్ లో వివాదాలు ఉన్నట్లు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారన్నారు.ఈ భూములను అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించిన పిదప ఆయన ఆదేశాల మేరకు చీడికాడ మండలం కోణంలో ఈ సర్వే నంబర్స్‌లో గల భూములకు సాగు దార్లు ఉన్నట్లు అడంగల్/ పహాణి లో సుమారు 40 మంది పేర్లను నమోదు చేసి 2013వ సంవత్సరంలో ధ్రువీకరించి అడంగల్ పత్రాలను రైతులకు, గిరిజనులకు ఇచ్చారన్నారు. ఇటీవల నోషనల్ ఖాతాలను తొలగించారన్నారు. తొలగించిన నోషనల్ ఖాతాలను పునరుద్ధరించాలని, ఈ భూములపై యాజమాన్య హక్కులు కల్పించి పట్టదార్ పాస్ పుస్తకాలను ఇచ్చి తగు న్యాయం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు దేముడునాయుడు

వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ

షాపుల యజమానులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-రావికమతం: తరచూ దుకాణాలలో చోరీలు జరుగుతున్న కారణంగా మండలంలో గ్రామాలకు దూరంగా ఉన్న పాన్ షాపుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రఘువర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, నేరాలు, చోరీలు జరగకుండా ఉండేందుకుగాను పలు పాన్‌షాప్‌లో యజమానులకు, మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో చోరీలను వెంటనే గుర్తించడానికి వీలవుతుందన్నారు. మండలంలో మేడివాడ గ్రామ సమీపంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలపై ఇదివరకు విధించిన చలానాలు వసూలు చేయడం, హెల్మెట్ లేనివారికి జరిమానా విధించామని ఎస్సై తెలిపారు.

భారీ వాహనం వెనుక నిలిచిన వాహనాలు

భారీ వాహనంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి జాతీయ రహదారి గుండా గురువారం తుని వైపు నుండి విశాఖ వైపు భారీ వాహనం ప్రయాణం సాగించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. భారీ వాహనం నెమ్మదిగా కదలడంతో ఇతర వాహన దారులు ట్రాఫిక్‌కు ఇబ్బందులు పడ్డారు. భారీ వాహన లారీ డ్రైవర్ అక్కడక్కడ ఖాళీ ప్రాంతంలో వాహనాన్ని నిలుపుదల చేస్తూ ప్రయాణాన్ని కొనసాగించాడు.

సాక్షి ఎడిటర్‌కు నోటీసులు ఇవ్వకుండా విచారణ తగదు

ప్రజాశక్తి- నక్కపల్లి: కూటమి ప్రభుత్వంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం పోలీసులు వ్యవహరిస్తున్నారని పాత్రికేయులు ఆరోపించారు. గురువారం విజయవాడలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసానికి ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా పోలీసులు వెళ్లి , తనిఖీలు చేయడాన్ని ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట నియోజకవర్గం యూనియన్ ప్రతినిధులు తప్పుబట్టారు. దీనిని ఖండిస్తూ తహసిల్దార్ నరసింహమూర్తికు యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు సత్యనారాయణ, ఆచంట రామకృష్ణ, రమేష్, గణేష్, రమణ బాబు, కుమార్, వెంకటేష్, తాతాజీ పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ప్రభుత్వానికి నచ్చని వార్తలు రాస్తే మీడియాను బెదిరించే ధోరణిలో పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు స్వామి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్ చింతల, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పారావు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నానాజీ, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్, సాక్షి జిల్లా ఇన్చార్జి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

అనకాపల్లి : సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో ఆయేషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్ల భాస్కరరావు, భీమరశెట్టి గణేష్, ఎ.వెంకట అప్పారావు, కర్రి గంగాధర్, సాక్షి రిపోర్టర్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

ఆలయాల్లో కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో శివ, కేశవ ఆలయాల్లో వార్షిక కళ్యాణోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక శివాలయంలో రాజరాజేశ్వరి దేవి సమేత రాజలింగేశ్వర స్వామి, కేశవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, దేవాదాయ శాఖ ఈవో కిరణ్మయి, శివాలయం చైర్మన్ గుమ్మడి గోవింద్, కేశవ ఆలయ చైర్మన్ కోట నాగేశ్వరరావు, చోడవరం నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-పాడేరు:సమాజంలో విభిన్న ప్రతిభావంతులను కాపాడాల్సి బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వశిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో 80 విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు, బ్రెయిలీ లిపి కిట్లు, ట్రైసైకిళ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవితా సెంటర్లపై వికలాంగ పిల్లలు ఉన్న తలిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తలిదండ్రులు భవిత సెంటర్లను సందర్శించి అక్కడ వికలాంగ చిన్నారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. పిల్లవాడు రోజు వారీ పనులు ఎలా చేయాలో నేర్పిస్తారన్నారు. రాయడం, చదవడం కమ్యూనికేషన్ నైపుణ్యాలను నేర్పించాలన్నారు. చిన్నారులకు బేస్ లైన్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

నర్సీపట్నంలో బహుమతులు ఇస్తున్న దాత

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు గురువారం ఉత్సాహంగా జరిగాయి. ఇందులో భాగంగా విశ్రాంత ఉపాధ్యాయులు పెంటకోట తులసిరావు విద్యార్థులకు తెలుగు భాష ప్రాధాన్యతను వివరించారు. శ్లోకాలు నేర్పించారు. దేశ ప్రముఖుల జీవిత చరిత్రలు తెలిపారు. గ్రంథాలయ అధికారి రమణ పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి మండలం తుమ్మపాల శాఖ గ్రంథాలయంలో గురువారం స్టోరీ టెల్లింగ్, మ్యాథ్స్ క్లాసులు నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ మ్యాథ్స్ టీచర్ అప్పారావు మ్యాథ్స్‌పై అవగామన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు న్యూస్ పేపర్ చదవడం, యోగ ఆసనాలు రిటైర్డ్ పర్సన్ రత్నకుమార్ చేయించారు. కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి వి.శిరీష పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ దమయంతి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడువ బహుమతులతో పాటు 10 కాన్సలేషన్ బహుమతులను వ్యాపారవేత్త వెలగా నారాయణరావు దంపతులు అందించారు. గ్రంథాలయానికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించిన వెలగ నారాయణరావు దంపతులకు గ్రంథాలయాధికారిణి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.

నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో విజ్ఞాన విద్యాన శిబిరం కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ అధికారి జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎం.సత్యనారాయణ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన కల్పించారు. సులభమైన రీతిలో ఇంగ్లీషులో మాట్లాడే విధానం గూర్చి వివరించారు.

ములగాడ : నీతివంతమైన జీవితాన్ని గడపడానికి చిన్న వయసు నుండి సుమతి శతకం, వేమన శతకం, కుమారీ శతకం, భాస్కర శతకం మొదలైనవి ప్రతి ఒక్కరూ అభ్యసించాలని న్యాయవాది జికెవి. రాజు అన్నారు. గురువారం మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో సుమతీ శతకంలోని అనేక పద్యాలను తాత్పర్యాలతో సహా వివరించి, అవి జీవితానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. గ్రంథాలయ అధికారి వి.అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సిసి జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, వాలంటీర్లు జ్యోతిర్మయి, సునీత పాల్గొన్నారు.. అనంతరం నీతి సూక్తులపై పోటీని నిర్వహించారు.

నక్కపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

జనసేనలో చేరిక

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో గురువారం పెందుర్తి కార్యాలయంలో నర్సీపట్నం నియోజక వర్గానికి చెందిన వైసిపిపార్టీ నుంచి నాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, ఇన్నం రమణ, నర్సీపట్నం వైసీపీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, నాతవరం మండలం వైసీపీ మాజీ యూత్ అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాస్, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు బొగ్గు మోహన్, దుర్గా ప్రసాద్ వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచడ హరినాథ్ అల్లాడ సురేష్, గొలగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోన నారాయణరావు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మెగా రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-విశాఖకలెక్టరేట్: జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులతో పాటు మొత్తం 149 మంది దాతలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడ క్రాస్ సొసైటీలు జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో జిల్లా పరిషత్ కూడలిలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వేర్వేరుగా శిబిరాలు ఏర్పాటు చేశాయి. రక్తదాన ఆవశ్యకతను తెలుపుతూ జిల్లా కలెక్టర్ పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కలెక్టరేట్ శిబిరంలో 143 మంది, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆరుగురు రక్తదానం చేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఆదిలీల ఫౌండేషన్, కలెక్టరేట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్ తో కలిసి రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్ అందరిలో స్ఫూర్తినింపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రవికుమార్, ఆదిలీల ఫౌండేషన్ ప్రతినిధి ఆదినారాయణ రాజు, కలెక్టరేట్ ఎవో ఈశ్వరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, వైద్యాధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనం

అసంపూర్తిగా అంగన్వాడీ భవనం

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో రామచంద్రపురం గ్రామంలో అంగన్వాడీ భవనం ఏళ్ల తరబడి అసంపూర్తిగా దర్శనమిస్తోంది. సుమారుగా దశాబ్ద కాలంగా స్లాబ్ పనుల వరకు నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో, పాడుబడిన మండల పరిషత్తు పాఠశాల భవనంలో ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రం నడుస్తోంది. ప్రభుత్వ భవనాలకు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వినియోగంలో లేకపోయినా విద్యుత్ మీటర్ మాత్రం ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ విషయంపై అంగన్వాడి సూపర్వైజర్ దుర్గాదేవిని వివరణ కోరగా నిధులకు ప్రతిపాదనలు పంపామని, మంజూరైన వెంటనే పనులు మొదలు పెడతామని తెలిపారు.

ఘనంగా ఆసరా వార్షికోత్సవం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆసరా 11 వ వార్షిక సమావేశం గురువారం జరిగింది. "అవసరం ఎక్కడో ఆసరా అక్కడ" అన్న నినాదంతో ప్రారంభించిన ఆసరా చారిటబుల్ సొసైటీ 10 సంవత్సరాలు పూర్తిచేసుకొని 11వ ఏడాదిలోకి అడుగు పెట్టింది. ప్రారంభం నుంచి కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు, వృద్ధులకు, మహిళలకు అనేక సేవలు అందిస్తుంది. ఈ సందర్భంగా ఆసరా ప్రెసిడెంట్ సి.సునీత మాట్లాడుతూ, బాగా వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల కోసం ఆసరా చారిటబుల్ సొసైటీ వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్‌తో కలిసి ఇంతవరకు 21 ట్యూషన్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్యూషన్ సెంటర్స్‌లో పిల్లలలో సృజనాత్మకతను, విజ్ఞానాన్ని పెంపొందించడం, మంచి విలువలతో కూడిన బాల్యాన్ని అందించడం కోసం కషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ సెంటర్లను మరిన్ని పెంచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లాలో 7 టైలరింగ్ సెంటర్లు ఉన్నాయని, వీటిలో కూడా వందలాదిమంది టైలరింగ్ శిక్షణ పొందుతున్నారన్నారు.

వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కె. రమాప్రభ మాట్లాడుతూ, ఈ సెంటర్లను మరింత క్రియేటివ్ గా నిర్వహించు కోవటానికి విద్యార్థులు వారంతట వారు చదవడం, రాయడం నేర్చుకునే విధంగా, అన్ని రంగాలలో కూడా వారికి ప్రవేశంతో పాటు నైపుణ్యం పెంపొందించే విధంగా నిర్వహణ జరగాలన్నారు. ఆ విధంగా బాలల వికాస కేంద్రాలుగా ఇవి వర్ధిల్లాలని, ఆ రకమైన కృషి ట్యూటర్స్ చేయాలని ఆమె కోరారు. ఇందుకోసం ఈ సెంటర్లకు విసిసి ఆసరా క్రియేటివ్ లెర్నింగ్ సెంటర్స్ గా పేరుని కూడా నిర్ణయించడం జరిగిందన్నారు.

విసిసి కన్వీనర్ కె.సుశీల మాట్లాడుతూ, ఆసరా అందిస్తున్న ఈ సహకారం చాలా గొప్పదన్నారు. ఆసరా లక్ష్యాలకు అనుగుణంగా విసిసి లక్ష్యాలు కూడా ఉన్నాయని, ఇద్దరి జర్నీ గడిచిన 10 ఏళ్లుగా నిర్విఘ్నంగా సాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు కలిసి నిర్వహించాలని, ఇప్పటివరకు చేసిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. గత నెల 24 న నిర్వహించిన మినీ బాలోత్సవం ప్రతులను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విసిసి కోఆర్డినేటర్ పి.సతీష్, ఆసరా కార్యవర్గ సభ్యులు శోభా, శ్రీనివాస్, పూర్వ సభ్యులు శ్యామల, సంజయ్, శ్రీనాథ్ కిషోర్ పాల్గొన్నారు.

మినీ బాలోత్సవ ప్రతులను ఆవిష్కరిస్తున్న ఆసరా, విసిసి ప్రతినిధులు

పనులను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ రమణ

కారిడార్ రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి: వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా పరిశ్రమల స్థాపన కోసం ఏపీఐఐసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు పనులను గురువారం నర్సీపట్నం ఆర్‌డిఓ వివి రమణ పరిశీలించారు. రాజయ్యపేట, డిఎల్ పురం, మూలపర్ర తదితర గ్రామాల మీదుగా రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ మేరకు ఆర్డీఓ రమణ రోడ్డు పనులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సత్తిబాబు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్‌ఐ సన్నిబాబు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి: పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సన్నిబాబు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం నక్కపల్లి, వేంపాడు ఆటో స్టాండ్ ల వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని, స్పీడు నియంత్రణ చేపట్టాలని సూచించారు.

జనసేన సభ్యత్వ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- మాడుగుల: ప్రజలకు ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాయపరెడ్డి కృష్ణ తెలిపారు. మండలంలోని ఘాట్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం క్రియాశీల సభ్యత్వం నమోదు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 52 00 క్రియాశీల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు. మాడుగుల మండలంలోని 3000 పైగా సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గట్రెడ్డి శివాజీ, ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి -నక్కపల్లి: మండల కేంద్రంలో గురువారం బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులు ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యానికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీ చేపట్టారు. ముందుగా హాకీ గ్రౌండ్‌లో జాతీయ జెండాను చేతబట్టి ఇండియన్ ఆర్మీకు సెల్యూట్ చేస్తూ ప్రదర్శన చేశారు. జై భారత్, జై హింద్ అంటూ క్రీడాకారులు, స్థానికులు సెల్యూట్ చేశారు. కోచ్ రాంబాబు, కార్యదర్శి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న హాకీ క్రీడాకారులు

పోటీలను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న

ఉత్సాహంగా ఎడ్ల పందేల పోటీలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మండలంలోని బలిఘట్టం గ్రామంలో మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందాల పోటీలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది రైతులు తమ ఎడ్లను తీసుకొచ్చారు. వీరిలో 8 మందికి నగదు బహుమతులు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అందజేశారు. కె.ఎల్.బి.పట్నం గ్రామంకు చెందిన బండారు చరణ్ హర్ష మొదటి బహుమతి రూ.15,000, రెండో బహుమతిని లెక్కలవాని పాలెం గ్రామానికి చెందిన పైడితల్లమ్మ తల్లి రూ.12,000 గెలుపొందారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో జరిగే సంప్రదాయ ఎడ్ల పందాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. ఈ రకమైన కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

రంధ్రం వద్ద కొమ్మను ఉంచిన స్థానికులు

జల్లూరు

వంతెన అప్రోచ్ రోడ్డుపై రంధ్రం

ప్రజాశక్తి -కోటవురట్ల: ఇటీవల పూర్తి చేసిన జల్లూరు వంతెన అప్రోచ్ రోడ్డు మధ్య రంధ్రం ఏర్పడడంతో ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే విధంగా ఉన్న రంధ్రానికి ప్రమాద సూచికగా స్థానికులు చెట్టు కొమ్మను అక్కడ ఏర్పాటు చేశారు. కాగా అప్రోచ్ రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టక పోవడంతో వాహనాల రాకపోకలు సాగించేటప్పుడు దుమ్ము దూళితో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు గుర్తించి పూర్తిస్థాయిలో అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-జికె.వీధి: మండలంలోని రింతాడ పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం రింతాడ గ్రామంలో పంచాయితీ నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా వడేలు పాండురాజు, ఉపాధ్యక్షులుగా రామారావు, ప్రధాన కార్యదర్శులుగా సంజీవరావు, శరభన్న దొర తదితరులు ఎన్నికయ్యారు.